విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02, జూలై 2023

రైతుల మెడక స్మార్ట ఫ్రీ ఫైడ్ మీటర్లు

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ మండలం కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన ట్రూ ఆఫ్ చార్జీ రైతుల పక్షాన ఎఫ్‌సి ఉరితాడుగా మారిందని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గౌస్‌పీర మాట్లాడుతూ స్మార్ట్ ఫ్రీ ఫ్రైడ్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి గృహ వినియోగ కనెక్షన్లకు స్మార్ట్ ఫ్రీ ఫైడ్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలి, ఇప్పటికే అనేక రకాలుగా విద్యుత్ చార్జీల పెంపుతో వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇటువంటి తరుణంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వినియోగదారుల పై భారం వేయడమే దారుణమన్నారు. ప్రభుత్వం అదనపు లోడ్, పిక్ డిమాండ్ పేరిట అన్ని కలెక్షన్లకు స్మార్ట్ ఫ్రీ పెయిడ్‌మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకుందని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు తలొగ్గి ఇటువంటి విధానాలకు శ్రీకారం చుట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రతినెల 200 యూనిట్లు పైబడి వాడే గృహ వినియోగ కనెక్షన్లకు తొలి దశలోనూ, మిగతా వారికి రెండో దశలోను, ఫ్రీపెయిడ్ మీటర్లు బిగించనున్నట్లు ఇందుకు ఆదాని కంపెనీకి టెండర్ ఖరారు కానున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇంతకు ముందు కూడా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తీసుకువచ్చి రైతన్నల మెడకు ఉచ్చు బిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ విషయాన్ని సీపీఐగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ తగ్గేంత వరకు సీపీఐ, ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమి స్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు ముల్లా శర్మాస్వలి, బషీర్, పట్టణ కార్యదర్శి మా భాష, పట్టణ సహాయ కార్యదర్శి మన్సూరు, మాల్యం శాఖ కార్యదర్శి చందా హుస్సేన, ఎస్ఎఫ్ఐ దబ్బ్యు మండల కార్యదర్శి అబిదా, ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ గ్రూపులు లేక నగరాలకు వెళుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలో 1984వ సంవత్స రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ ఆర్ట్స్ గ్రూపులతో వెలసి నది నాటి నుండి కళాశాల కళకళను సంతరించుకొని అభివృద్ధి చెందు చుండెను తరువాత స్టాఫ్ తక్కువగా ఉన్నందు వలన సైన్స్ గ్రూపులను తొలగించారు. సైన్స్ గ్రూపుల కోసం రాను రాను విద్యార్థుల సంఖ్యతక్కువై విద్యార్థులు సైన్స్ గ్రూపుల కోసం నగరా లకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. నాటినుండి సైన్స్ గ్రూపుల కోసం అధికారులకు ప్రజాప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఎంత మొరపెట్టుకున్నానూ ఎన్ని విన్నపాలు చేసిననూ మా మొరలు ఆలకించే నాథుడే లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ, స్పందించి సింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సైన్స్ గ్రూపులు మంజూరు చేసి తగిన స్టాఫ్ ని అందించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

సన్నాహక సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పెద్దపప్పూరు మండలంలో శ్రీకృష్ణదేవ రాయలు గుడిలో శనివారము ఎమ్మార్పీఎస్ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల ఆరవ తేదీన తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలో ఎమ్మార్పీ ఎస్ సన్నాహక సభ విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టి.ఆది నారాయణ, పెద్దిరాజు పిలుపుని చ్చారు. వారు మాట్లాడుతూ ఈ సన్నాహక సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మునంగి నాగరాజు మాదిగ విచ్చేస్తున్నారు. ప్రతి గ్రామం నుండి యువత, విద్యార్థులు ఎమ్మార్పీఎస్ నాయకులు కదిలి రావాలన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై మాదిగలంతా అతి త్వరలోనే చలో హైదరాబాద్ కు మాదిగ ఉపకులాలతో లక్షలాదిమంది తరలి రావాలని మహాసభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.ఎమ్మార్పీఎస్ నాయకులు సివి. రవి మాదిగ, కంబగిరి మాదిగ, మధు మాదిగ పాల్గొన్నారు.

రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచే రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు సామజిక భద్రతా చట్టాన్ని తీసుకురావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, ఏపి చేతి వృతిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య ఇతర నాయకులతో కలసి రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు గోడపత్రికలు విడుదల చేశారు. జాఫర్ మాట్లాడుతూ తమ వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని వారికి అండగా వుండాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు.రజక వృత్తిదారులకు ప్రభుత్వాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించక పోవడంతోనే వారు వృత్తిని వదలి ఇతర పనుల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులు పనిచేసే పరిసర ప్రాంతాల్లో వారికి భద్రత కరువైందని ఏకరువు పెట్టారు. రజకులకు దోభిఘాట్ లను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని నీటి సౌకర్యంతోపాటు విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు.సరైన రీతిలో రజకులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోక పోవడంతో సొంత గ్రామాలు వదలి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడు తోందని విచారం వ్యక్తంచేశారు. రజకుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారికి అందాల్సిన పథకాలు అందడం లేదని అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్‌లో జరుగబోయే రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సుకు 26 జిల్లాల నుండి రజ కులు పెద్ద ఎత్తున పాల్గొం టున్నారని వృత్తి దారులందరూ హాజరై సదస్సును జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, రాప్తాడు సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సింగనమల నియోజవర్గం కార్య దర్శి నారాయణ స్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్, గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతలయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, నాయకులు నాగప్ప, ధనుంజయ, రాజు, పెయింటర్ భూషణ ఆది నారాయణ, పుట్లూరు సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య, నాయకులు గోవిందరాజులు, ప్రసాద్ గౌడ్, తదితరలు పాల్గొన్నారు.

పత్తి పంటకు పంటల భీమా ప్రకటించాలి

విశాలాంధ్ర - యాడికి : మండల వ్యాప్తంగా పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని శనివారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి పంట సాగు చేసిన రైతులు పత్తి పూత కాయలు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని, మిగతా పంటలకు కూడ నష్టపరిహారం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, హుస్సేన్ ఫీరా, సుదాకర్ గౌడ్, ముత్యాల రెడ్డి, సిపిఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రానికి చెందిన తేదేపా కార్యకర్త బోయ వీధికి చెందిన బోయ ఓబన్న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఓబన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకి ధైర్యంగా ఉండాలని, అండగా తెలుగుదేశం పార్టీ, మేమంతా ఏ ఆపద వచ్చినా మీ కుటుంబానికి అండగా ఉంటామని, ఆ కుటుంబాన్ని ఓదార్చి అంతిమ సంస్కరాలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సి.వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, శింగనమల నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కె.రాముడు, కాయల సురేష్ యాదవ్, గ్రామకమీటి అధ్యక్షులు బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్, విజయ్, యక్కలూరు రాముడు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ కు పోలీస్ కళ్లెం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జిల్లా కేంద్రంలోని పలు మార్గాల్లో టువీలర్ ర్యాష్ డ్రైవింగ్‌కు పోలీసులు చెక్ పెట్టారు. నగరంలోని సాయినగర్ లో లేడీస్, గర్ల్స్ బాయ్స్ హాస్టళ్లు వందల సంఖ్యలో ఉండటంతో వన్ టౌన్ పోలీసులు శనివారం ఆ ప్రాంతంలో వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. సాయినగర్ 3,4 వ క్రాస్ సర్కిళ్ళలో టువీలర్లను నిలిపి లైసెన్స్, వెహికల్ రికార్డులు తనిఖీ చేశారు. పోలీసులు అడిగిన రికార్డుల్లో ఏ ఒక్కటి లేకపోయినా కేసులు నమోదు చేస్తున్నట్లు సమాచారం. వెహికల్ రికార్డులు సక్రమంగా ఉన్నా ర్యాష్ డ్రైవింగ్ పై యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి ర్యాష్ డ్రైవింగ్ తో జరిగే నష్టాన్ని తెలియ జేశారు.మరోసారి ఇలాంటి ర్యాష్ డ్రైవింగ్ చేసినా, లైసెన్స్ లేకుండా వాహనం నడిపినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని యువతను పోలీసులు హెచ్చరించారు.

అనుబంధం కమిటీలు ఎమ్మెల్యేకు సన్మానం

విశాలాంధ్ర - నల్లమాడ : మండలంలో వివిధ కులాల వారిగా వైఎస్సార్ సీపి అనుబంధ కమిటీలు శనివారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ఘనంగా పూల మాలలు దుశ్శాలవాలతో ఘనంగా సన్మానం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ కోసం కృషి చేసి గెలుపునకు సైనికలా కృషీ చేయాలి. ఈ కమిటీలో నరశింహా రెడ్డి,చిన్న నాగన్న, రవిప్రకాష్‌దిన్నాదేవి దేవలా నాయక్, షంషీర్, సూర్యనారాయణలను అనుబంధ కమిటీగా ఎంపిక చేసిన ట్లు తెలిపారు. వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టెక్నికల్ కోర్సులకు పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఈనెల మూడవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు టిటిసి 2023 టెక్నికల్ కోర్సులకు కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జ్ డిఇఓ రంగస్వామి తెలిపారు. డ్రాయింగ్ హ్యాండ్లూము టైలరింగ్ హయ్యర్ గ్రేడ్ ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మూడవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఉదయం 10 గంటలనుండి 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 4:30 వరకునిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు రాస్తున్న వారు హాల్ టికెట్లను వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

గడప గడపన ఘన స్వాగతం

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలం పాల్తూరు గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వ రరెడ్డి, ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులతో కలిసి గడప గడపలో పాల్గొన్నారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి తమ అభిమానాన్ని చూపారు. ముందుగా గ్రామంలోని సుంకులా పార్వతి అమ్మవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గతంలో తాము ఎదుర్కొన్న సమస్యలను, ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మేలను వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో తాము పొందిన లబ్ధి గురించి తెలిపారు. ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి, సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, శివ, ఎంపిడిఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీఆర్వో పక్కిరప్ప, వైస్సార్సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు ఓబులేసు మృతి

విశాలాంధ్ర - ఉరవకొండ : వైయస్సార్సీపి పార్టీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, సీపీఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర నాయకులు శివన్న, సీపీఐ ఉరవకొండ తాలూకా కార్య దర్శి మల్లికార్జున, వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,యువ నేత ప్రణయ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, వైస్ ఎంపీపీ నరసింహులు, వీరితోపాటు వైఎస్ఆర్సిపి, సీపీఐ,సిపిఎం పార్టీల నాయకులు తొ పాటు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో ఆయన అభిమానులు, మిత్రులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని తెలుపుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సి.ఓబులేసు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో సుదీర్ఘ కాలము పనిచేశారు. బ్యాంకు ఉద్యోగంలో చేరి ఉద్యోగుల యొక్క సమస్యలపై కూడా ఆయన ఎన్నో పోరాటాలను నిర్వహించారు. పేద రైతులకు, ప్రజలకు ఆయన ఎన్నో మేలు చేసే కార్యక్రమాలను చేశారు. పదవి విరమణ తర్వాత వైఎస్ఆర్సిపి పార్టీలో చేరి చురుకైన నాయకుడిగా పని చేస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితోనూ ఆయన మంచి సంబంధాలను కొనసాగించారు.

గురుపౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - బొమ్మనహల్ : మండలంలోని ఉద్దేహళ్ గ్రామ సమీపన వేదవతి హగరి ఒడ్డున వెలసిన షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఉన్నందున శనివారం ఆలయం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మాజీ ఎంపీపీ లాలు సాబ్ తెలిపారు. సోమవారం గురు పౌర్ణమి వేడుకలకు వేలాది మంది భక్తులు వస్తుండడంతో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేసున్నట్లు ఆయన తెలిపారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

8న కళ్యాణదుర్గంలో సీఎం జగన్ పర్యటన

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేల ఈనెల 8న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం రానున్నారు. రైతు దినోత్సవం సంబరాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ శనివారం వెల్లడించారు. కలెక్టర్ గౌతమి , ఎస్ పి శ్రీనివాసరావు, జెసి కేతన్ గార్గ్ , ఆర్డీవో నిశాంత్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కరణం చిక్కప్ప ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణంలో హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. కంబదూరు బైపాస్ లోని కస్తూరిబా పాఠశాల సమీపంలో బహిరంగ సభ ఏర్పాట్లను చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు భద్రత ఏర్పాట్లు కూడా జిల్లా అధికారులు తో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతపురం జిల్లాలో అన్నదాతలు పడుతున్న కష్టాలను తీర్చిన ప్రభుత్వం తమదేనని ఇటీవల కాలంలో పంట నష్టపోయిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం వస్తున్నట్లు మంత్రి ఉషశ్రీ తెలిపారు. రూ. 210 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో జిల్లా రైతాంగానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు . ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా ప్రజలు, కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులు, మహిళలు , శ్రామికులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

దేవాలయానికి విరాళం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పాండురంగ దేవస్థానానికి మండల కన్వీనర్ వన్నూరుస్వామి తమ వంతు సహాయంగా రూ.10వేల రూపాయలు విరాళంగా శనివారం అందించారు. హిరేహాల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పాండురంగ దేవస్థానాన్ని సర్వసుందరంగా నిర్మించాలని ఆయన సూచించారు. మండల కన్వీనర్ వన్నూరు స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు సింగాడీ జగదీష్, రహమతుల్లా శివారెడ్డి, గవిసిద్ధ, కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - ఉరవకొండ : రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, అన్నారు. ఉరవకొండ మండలంలోని రాకెట్ల తాండ గ్రామంలో రూ.8 లక్షల ఎంపి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం వారు భూమిపూజ చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తన పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు మరోవైపు అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తూ రాష్ట్రా న్ని దేశంలోనే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్తున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99శాతం అమ లు చేశామన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీలు,ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - శెట్టూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో నేటి నుంచి గ్రామ,వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని మండల ప్రత్యేకాధికారి డిప్యూటీ కలెక్టర్ నీలమయ్యా తెలిపారు. శనివారం మండల పరిధిలో పెరుగుపాలెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామని వారు తెలిపారు.సమస్యల పరిష్కారానికి జులై 25వ తేదీ వరకు రెండు బృందాలుగా ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదాయం, కులం, పుట్టినతేదీ ధ్రువపత్రాలు, కొత్త రేషన్ కార్డులు, సీసీఆర్సీ కార్డులు, ఆధార్ కు బ్యాంక్ లింకేజి, ఆధార్ కార్డుల్లో మార్పులు వంటి సేవలు అందిస్తారన్నారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని వాలంటీర్లు గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తారని, ఈ దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తారన్నారు. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలని సూచించారు.ఎంపీడీఓ మైథిలి, జడ్పిటీసి మంజునాథ్, గ్రామ సర్పంచ్ పెరుగు తిమ్మరాజు, డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఈఓఆర్డీ రఘురాం రావు, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ అన్వేష్, వీఆర్వో వీరేష్,డిజిటల్ అసిస్టెంట్ నాగరాజ్, సచివాల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కనేకల్ మండలం కేంద్రంలోని గ్రామ సచివాలయంలో 1,2 జగనన్న సురక్ష క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ హెచ్. సంధ్య, జడ్పిటిసి పద్మావతి, టౌన్ మండల కన్వర్ కేశవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతరాయ, టౌన్ సచివాల కన్వీనర్ గౌస్, కాంట్రాక్టర్, గంగాపురం ముత్తు, కలందర్, మా పీరా,తహసిల్దార్ రజాక్ వలి, ఎంపీడీవో, డి శ్రీనివాసులు, సచివా లయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్టొన్నారు.

బొమ్మనహాల్ : ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం అని అందుకోసం ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పద్మ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిటిసి నీలవేణి పేర్కొన్నారు.వైస్ ఎంపీపీలు రమేష్ నాగరత్నమ్మ, ఎంపీడీవో షకీలా బేగం, తహసిల్దార్ శ్రీనివాసులు, ఈవోపీఆర్డి విజయమ్మ, పంచాయతీకార్యదర్శి రవికుమార్,తదితరమండలశాఖఅధికారులు,ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు

విడపనకల్లు : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, జెడ్పిటిసి హనుమంతు కన్వీనర్ బసన్న, వైస్ ఎంపిపి భీమరావ్, సర్పంచ్ కేశన్న, తహసిల్దార్ ఈరమ్మ, ఈఓఆర్డి సత్య బాబు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఊమారాణి, పంచాయతీ కార్యదర్శి భాషా అన్నారు. శనివారం హంచనహాల్ గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష బహిరంగ సభ నిర్వహించారు. మాట్లాడారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల భాగంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని, ఇంకా ఈ పథకాలను అందని వారు జగనన్న సురక్ష ద్వారా అన్ని పథ కాల విధంగా చర్యలు చేపడతామన్నారు.

డి.హీరేహాళ్ : మండల పరిధిలోని మలపనగుడిలో మరియు మండల కేంద్రమైన గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సింగాడి జగదీష్, విజయ్ గౌడ, రాళ్ళ తిమ్మరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, విద్యా కమిటీ చెర్మెన్ తొండే వెంకటేష్,సర్పంచ్ మల్లికార్జున, రుద్రేశ్, గొల్ల సురేష్, తహాసీల్దార్, ఇంఛార్జి ఎంపీడీవో బలరామ్, సర్పంచ్ లక్ష్మి, సింగాడీ మంజు, బోయ నాగ, ఎరిస్వమి, హనుమంత్ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా 129మంది అర్హులైన లబ్ధిదారులకు దృవపత్రాలు జారీ చేయడం జరిగినది.

తాడిపత్రి : ముచ్చుకోట గ్రామ ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని ఆర్డిఓ మధుసూదన్ రెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం ముచ్చుకోట గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మార్వో లక్ష్మీ నాయక్ ఎంపీడీవో బి రామకృష్ణ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి ఈఓఆర్డి కమలా భాయ్ డిప్యూటీ తాసిల్దార్ మహబూబ్ బాషా పంచాయితీ సెక్రెటరీ సుబ్బరాయుడు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాతావరణ బీమా లో రైతులకు అన్యాయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: వాతావరణ ఆధారిత పంటల భీమాలో శ్రీ సత్య సాయి జిల్లాలో వేరుశెనగ పంట వేసిన రైతులుకు తీవ్ర అన్యాయం జరిగింది అని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి అన్నారు. శనివారం అయన ఓ ప్రకటన విడుదల చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లాలో మెజారిటీ మంది రైతులు వేసే పంట వేరుశెనగ కాగా, ప్రస్తుతం జిల్లాలోని 32 మండలాలకు గాను కేవలం 14 మండలాల్లో మాత్రమే భీమా వర్తింపచేసి మిగిలిన 18 మండలాలకు మొండి చెయ్యి చూపడాన్ని అయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం మూడు లక్షలకు పైగా రైతులు వేరుశెనగ పంట వేస్తే కేవలం ఎనబై వేలు మందికి మాత్రమే భీమా కల్పించారు అని, పుట్టపర్తి నియోజవర్గంలో ఒక్క నల్లమాడ మండలం తప్ప మిగిలిన అయిదు మండలాలకు భీమా వర్తింప చేయలేదు అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యుదు కానీ, జిల్లాలో ప్రజా ప్రతినిధులు కానీ ఈ అంశం పై శ్రద్ధ చూపకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది అన్నారు. 2019-20 ఏడాదికి గాను ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇవ్వాల్సిన దాదాపు రూ.1260 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేయలేదు అని , ఇవే కాక తెలుగుదేశం ప్రభుత్వంలోని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిన నీచపు ప్రభుత్వం అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతు భరోసా పేరుతో కేంద్రం డబ్బుతో రైతులను దగా చేస్తున్నారు అని, ఎందుకు పనికి రాని రైతు భరోసా కేంద్రాలు , కళే లేని వైయస్సార్ జలకల, డ్రిప్పు స్ప్రింక్లర్లుకు సబ్సిడీ రద్దు, నాణ్యమైన విత్తనాలు పంపిణీలో దారుణంగా విఫలం అయ్యారన్నారు. నాలుగేళ్ల పాలనలో మొత్తం రైతాంగం గమనించింది అని, సరైన నిర్ణయం తీసుకొని ఈ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపే బాధ్యత రైతులు తీసుకుంటారు అని అన్నారు. ఇప్పటికైనా అన్ని మండలాలకు అన్ని పంటలకు భీమా వర్తింప చేయాలని , లేకపోతే తగు రీతిలో ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించాలి

విశాలాంధ్ర - తనకల్లు : ప్రతి రైతుకు కర్రి సీజన్లో పెట్టుబడి సాయం రూ.10,000 అందించాలని, అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోతూనే ఉన్నామని, రైతు రుణాలు అన్నిటినీ వెంటనే మాఫీ చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని తదితర డిమాండ్లతో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ ఆధ్వర్యంలో ర్యాలీతోపాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతు ప్రతి ఎకరమునకు పదివేల రూపాయలు పెట్టుబడి సాయంగా అందిస్తున్నదని, ఆ ప్రభుత్వ తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా మన రైతన్నలకు ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు ప్రకారంగా పెట్టుబడి సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రైతులు మస్తాన్, చౌడప్ప జల్లుచలపతి, శ్రీనివాసులు,లక్ష్మన్న, కృష్ణయ్య పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - ధర్మవరం : గర్భిణీ మహిళలు పౌష్టిక ఆహారమును విధిగా తీసుకోవాలని డాక్టర్ పద్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని పుట్టపర్తి రోడ్డు ఎర్రగుంట వద్దగల దేవి నర్సింగ్ హోమ్ లో శనివారం డాక్టర్స్ డే సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు చక్కటి పౌష్టిక ఆహారంతో పాటు ఆరోగ్య నియమాలు పాటించాలని తెలిపారు. గర్భంతో ఉన్నవారు తిన కూడనీ పండ్లు, ఆహార పదార్థాలను వారు వివరించారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడం వలన శిశువు యొక్క శారీరక ఆకృతి, వారి యొక్క ఆరోగ్య స్థితి తెలియజేస్తుందన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించు కేసులను అడ్మిషన్ చేసుకొని ఉచితంగా వైద్య సేవలను కూడా అందించబడునని వారు తెలిపారు. మొత్తం 60 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ చేయడంతో పాటు ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, వివరించడం జరిగిందని తెలిపారు. దేవి నర్సింగ్ హోమ్ సిబ్బంది

సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత గల వారందరికీ కూడా లబ్ధి పొందేలా సేవలు చేయాలని ఎంపీడీవో సౌజన్య కుమారి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కునుతురు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ సత్యమయ్య అధ్యక్షతన జరిగిందని తెలిపారు. గత ఏడు రోజులుగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని,వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 11రకాల సర్వీసులను గూర్చి వివరించడం జరిగిందన్నారు. తదుపరి మండల ఉపాధ్యక్షులు పాటిల్ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి చాంద్ బాషా చేతులు మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 750 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈఓఆర్డి మమతా దేవి,సూపర్డెంట్ నబి రసూల్, పంచాయతీ కార్యదర్శి సువర్ణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గిడ్డంగి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతులు పండించిన పంటను నిలువ ఉంచుకోవడానికి మార్కెట్ యార్డులో గిడ్డంగి సౌకర్యం కల్పించాలని వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు తెలిపారు. కొత్త చెరువులోనే మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మండలాల్లో పండ్ల తోటలు అధికంగా ఉన్నాయని, గిట్టుబాటు ధర వచ్చేంతవరకు వాటిని నిలువ ఉంచుకోవడానికి శీతల గిడ్డంగి సౌకర్యం కల్పించాలని కోరారు. ఇలాంటి సౌకర్యాలు రైతులకు లేక తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. ప్రస్తుతం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మార్కెట్లకు తరలించి తక్కువ ధరలకే అమ్ముకోవాల్సి వస్తుంది. ఈ గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతులు అందులో నిలువ ఉంచుకొని గిట్టుబాటు ధర వచ్చినప్పుడు వాటిని అమ్ముకుంటానన్నారు. ఇక్కడ వర్షాధారపు ద్వారా పంటలు పంటనందున ఉపాధి హామీ పథకం కింద మామిడి చెట్లను సాగు చేసి వాటిని సంరక్షించుకుంటున్నారు. వాటి ద్వారానే ఎక్కువ రైతులు ఉపాధి పొందుతున్నారు. కావున ప్రభుత్వం గుర్తించి కొత్తచెరువు మార్కెట్ యాల్డ్ లో ఉన్న శీతల గిడ్డంగి పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, ఎంపీటీసీ సాంబశివరెడ్డి, ముద్దల భాస్కర్, వెంకటరాముడు, శివ, మాధవ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రాష్ట్ర స్థాయి జాయింట్ డైరెక్టర్ డాక్టరు నరసింగ రావు ఆకాస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోనీ అన్ని గదులను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కాన్పుల గది,లాబ్ రూంను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తదనంతరం 26.6.23 నుండి 16.7.23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న లెప్రసి సర్వేలో భాగంగా చిలమత్తూరు-1 సచివాలయం పరిదిలో జరుగు తున్న లెప్రోసిసర్వే ను పరిశీలించారు. 4 మంది అనుమానితులను గుర్తించి తగిన చికిత్సలు చేశారు. సిబ్బంది యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పుట్టపర్తి జిల్లా డిఎల్ఓ డాక్టర్ తిప్పయ్య, డిపిఎంఓ డాక్టరు రెడ్డి కుమార్ రెడ్డి, పిహెచ్సి డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ తేజశ్రీ వాణి, 104 డాక్టర్ హర్ష వర్ధన్,పర్యవేక్షకులు గోవిందప్ప, ఆరోగ్య కార్యకర్తలు, అషాలు పాల్గొన్నారు.

కార్డుదారులందరికీ రాగులు, బియ్యం ఉచితం

విశాలాంధ్ర - హిందూపురం : మండలం లోని అర్బన్, రురల్ గ్రామాల కార్డుదారులకు నిత్యవసర సరుకుల పంపిణీలో భాగంగా, జులై 1వ తేదీ నుండి కార్డు దారులందరికి బియ్యం, మూడు కేజీల రాగులు ఉచితంగా ఇస్తారని, చెక్కెర అరకిలో 16.00 రూపాయిలు, అంత్యోదయ కార్డుదారులకు 1 కిలో చెక్కెర 13.50 రూపాయిల కు పంపిణీ చేయబడునని, హిందూపురం అర్బన్ కార్డుదారులకు జులై 1వ తేదీ నుండి గోధుమ పిండి 1 కేజీ 16.00 రూపాయిలుకు పంపిణీ చేయబడునని. ఈ అవకాశాన్ని కార్డుదారులందరు సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం మండల తాహసిల్దార్ హసీనా సుల్తానా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

పంటల పరిశీలన

విశాలాంధ్ర - తలుపుల : మండలం పరిధిలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో సేంద్రియ రైతుల పొలాలను తనిఖీ చేయడం కోసం లోకాన్ సంస్థ నుంచి జిష్ణు కేరళ నుండి రావడం జరిగింది. గొల్లపల్లి తండా గ్రామంలో శంకర్ నాయక్ పొలమును తనిఖీ చేసి రైతూ డైరీ, సీజనల్ ఫార్మ్స్, మార్కెటింగ్, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తనము తదితర సమాచారమును రైతు దగ్గర నుంచి తీసుకోవడం జరిగింది.సోములవాండ్ల పల్లిలో ని రామాంజనేయులు, ఒదులపల్లి లోని సుబ్బరాజు పొలాలను కూడ విసిట్ చేయడం జరిగింది.సి ఎస్ ఏ సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ ఆది నారాయణ,విత్తన అధికారి జనార్ధన్, కోఆర్డినేటర్ అశోక్ కుమార్,బ్లాక్ కోఆర్డినేటర్ లు శ్యామల,గంగులప్ప రమణ, సూర్యం మను, రైతులు పాల్గొన్నారు.

కంచే కాసులకు తలవంచే.... ?

- వంక పొరంబోకులో ప్రైవేటు వ్యక్తికి రోడ్డు
- బోరు వేయాలంటే రోడ్డు వదలాల్సిందే
- ఇష్టారాజ్యంగా మట్టి తరలింపు
- ముడుపులు మత్తులో రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర- లేపాక్షి : ఎన్నో వందల సంవత్సరాల క్రితమే అప్పటి పాలకులు వరదల నుండి గ్రామాలకు ఎలాంటి ప్రమాదం లేకుండా పొంగే వరదను సైతం గ్రామీణా చెరువులకు వంకల ద్వారా మళ్లించి ప్రజల అవసరాలకు వజ్రాయుధంగా మలిచిన ప్రస్తుత రెవెన్యూ అధికారులు మాత్రం కాపాడవల్సిన వంక పోరంబోకు భూమిలో ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకుర్చుడం కోసం కంచె కాసులకు తలవంచే ? విధంగా అనధికార ఆదేశాలు ఇస్తున్నారు. మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ సమీపంలో ఓ రాష్ట్రానికి చెందిన రియలేట్ వ్యక్తి 18 ఎకరాల భూమిని కొనుగోలు చేసారు. అయితే రెవెన్యూ రికార్డుల మేరకు ఆ భూమికి స్కెచ్ ప్రకారం పొలాల మీదుగా దారి వున్నప్పటికి అడ్డదారిలో జాతీయ రహదారి అత్యంత దగ్గరలో వుండడంతో ఈ మార్గంపై కన్నుపడిన సదరు రియల్టర్ ఏవిధంగానైనా జాతీయ రహదారి వైపు వెళ్లి రోడ్డును ఏర్పాటు చేసుకుంటే లక్షల్లో తన భూమి కోట్లలో మారుతుందని కొంతమంది. స్థానికులతో రెవెన్యూ అధికారులకు వల పన్నారు. కాసులకు కక్కుర్తి పడ్డ రెవెన్యూ అధికారులు రికార్డులలో లేకపోయినప్పటికి పక్క పొలాలకు నోటీసులు ఇచ్చి మరి రోడ్డు వదలాలని ఒత్తిళ్ళ చేసారు. అయితే గత కొద్ది రోజుల క్రితం ఆ వంక పక్కన వున్న ఓరైతు బోరుబావి కోసం బోరు తవ్వుతుంటే రెవెన్యూ అధికారులు నిలుపదల చేసి వాల్టా చట్టమని హెచ్చిరించారు. అధికారులతో కలిసిన ఆ రైతుకు బోరు కావాలంటే రోడ్డు వదలాలని హుకుం జారీ చేసారు. చేసేదిమిలేక రోడ్డుకు అడ్డు చెప్పని రైతు కూడా బోరు వేసుకున్నారు. ఇక్కడా రాని వాల్టా కాసుల ముందు చట్టాన్ని తాకట్టు పెడతారని, అక్కడున్న రైతులు చర్చించుకోవడం గమనారం. అయితే రెండు మూడు సార్లుకు పైగా తహసిల్దార్ సర్వేయర్లుపై ఒత్తిడి తెచ్చి వంకను కొలతలు వేసినప్పటికీ వంకపొరంబోకు భూమిగాను వుందని వారు తేల్చగా ఏదో విధంగా రియల్ఎస్టేట్ వ్యక్తికి రోడ్డు మార్గం చూపాలని ఒత్తిడి చేసినట్టు సమాచారం. అయితే వంక పొరంబోకును ఎట్టి పరిస్థితుల్లో అన్యాక్రాంతం కాకుడదని ప్రకృతి రూపంలో పెద్ద ఎత్తును వర్షాలు వస్తే పొంగే వరదకు అడ్డుకట్టగా ఉండాలనే పొరంబోకు భూమిని అప్పటి పాలకులే రికార్డులో కనబరిచారు. కంచిసముద్రం పెద్దచెరువు నుంచి ఒక వంక, కంచిసముద్రం చిన్న చెరువు నుంచి రెండు మరువల నీరు కూడా ఈ వంకద్వారానే కల్లూరు, చోళసముద్రం చెరువులకు పోతాయి. కల్లూరు చెరువు నుంచి కగ్గలు చెరువుకు, అనంతరం కొట్నూరు చెరువులోకి పోయి పెన్నానదిలోకి నీరు చేరుతాయి. ఇలాంటి వంకపై సొంత లాభం కోసం రోడ్డు నిర్మిస్తే భవిష్యత్లో వంకలు నాశనం కావడమే కాకుండా వర్షపు నీరు గ్రామాల్లోకి చేరే అవకాశం లేకపోలేదు. దీని ద్వారా ప్రజా నష్టం సంభవించే అవకాశం వుందని రైతులు వాపోతున్నారు.

స్వార్థం కోసం పచ్చని చెట్లు బలి..... ఈ రోడ్డు నిర్మాణం కోసం వంకపొరంబోకులో వున్న పచ్చని చెట్లును యంత్రాల సహాయంతో తొలగించి రోడ్డు నిర్మించుకుంటున్నారు. వంకలో ఏ పనులు చేయాలన్నా అధికారుల అనుమతితో ఎటువంటి యంత్రాలను వినియోగించకుండా కూలీలతో చేయాల్సిన పనులను నిభంధనలకు విరుద్ధంగా యంత్రాల సహాయంతో పనులు చేస్తున్నారు.

అక్రమంగా మట్టి తరలింపు.... అనుమతులు లేవు అంతకుమించిన ఆదేశాలు లేవు. పట్టుకునే వారు ఎవరు లేరని ఇష్టారాజ్యంగా యంత్రాల సహాయంతో కల్లూరు చెరువు నుంచి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తు రియల్ ఎస్టేట్ భూమికి తరలిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా లక్షలాది రూపాయాలు సొమ్ము చేసుకుంటున్నారు.

తహసిల్దార్ వివరణ.... వంక పోరంబోకులో రహదారి ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు లేవు. ఎవరైనా వంక పోరంబోకు స్థలాల్లో అక్రమంగా రహదారులు లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. వెంటనే సర్వేయరును పంపి వంక పోరంబోకుకు సంబందించిన ఆస్తులపై సర్వే చేయించి ఆ భూములను కాపాడుతామని తహసిల్దార్ బాబు తెలిపారు.

పవన్ ను విమర్శించే అర్హత ఎమ్మెల్యేకి లేదు

విశాలాంధ్ర-ధర్మవరం : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శించే అర్హత ఆ స్థాయి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి లేదు అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తిరుపతిలో పవన్ కళ్యాణ్ పై ఇష్టమొచ్చినట్లు, నోటి దురుసుతో మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రతిపక్షాల యొక్క అనైక్యతను ఆసరాగా చేసుకుని, లోపకార ఒప్పందం పెట్టుకొని కేతిరెడ్డి గెలవడం జరిగిందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై చేసిన వాక్యాలు అర్థరాహిత్యం అని వారు మండిపడ్డారు. నియోజకవర్గంలో ప్రజలకు కేతిరెడ్డి ఏమి చేశాడో? ప్రజలకు తెలిసిన అని తెలిపారు. నేటి ఎమ్మెల్యే కేతిరెడ్డి యూట్యూబ్లో యాక్టర్ గా ఉంటూ ఫేస్బుక్లో తన కార్యక్రమాలను జరుపు కుంటూ ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. పవన్ కళ్యాణ్ సభను ఎద్దేవా చేయడం ఇకనైనా మానుకోవాలని, లేదంటే నేరుగా ఎదుర్కొంటామని తెలిపారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు కొరకే పల్లకి మోస్తూ, ప్రజా సమస్యలపై యుద్ధం చేస్తున్నాడు అన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిస్వార్థంగా ఉంటే ఏ పార్టీకైనా ప్రజలు మద్దతు పలుకుతారని తెలిపారు. ఎమ్మెల్యే చేస్తున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

సమస్యల పరస్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - అగళి : ప్రజల సమస్యల పరస్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కలెక్టర్ అరుణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజల ముగింటకే 11 రకాల సర్వీస్ లను అందించడానికి చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సచివాలయంలో వివిధ ధృవీకరణ పత్రాలను కలెక్టర్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామపంచాయతీలలో వాల్టా చట్టం అమలులో ఉందని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాల్టా చట్టాన్ని తొలగించాలని అదే విధంగా అగళి చెరువు కు నిరందించే సువర్ణముఖి సప్లై ఛానల్ మరమ్మతు పనులు చేయించాలని రైతులుపట్టదార్ పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకొన్నా వారికీ వెంటనే పాస్ పుస్తకాలు అందించే విదంగా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటున్నామని కలెక్టర్ తెలిపారు. వెంట సబ్ కలెక్టర్ కార్తీక్, డివిజనల్ పంచాయతీ అధికారి శివారెడ్డి, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తాహసిల్దార్ జమానుల్లా ఖాన్, వ్యవసాయ అధికారి శేఖరనాయక్, స్థానిక వైకాపా నాయకులు, ఎంపీపీ రేణుక కామరాజ్ ,మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్, మండల కోఆప్షన్ సభ్యుడు నాసిర్ షాబ్, బీసీ సెల్ నాయకుడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవలను అందిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం : ఖాతాదారులకు మరింత ఉత్తమమైన సేవలను అందిస్తామని ధర్మవరం ఎస్బిఐ మేనేజర్లు.. మెయిన్ బ్రాంచ్ సురేష్, మార్కెట్ బ్రాంచ్. సమీర్ హుస్సేన్, సిల్క్ బ్రాంచ్. సుధాకర్, టౌన్ బ్రాంచ్ సూర్యలు తెలిపారు. ఈ సందర్భం గా పట్టణంలోని మొత్తం నాలుగు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు కార్యాలయంలో శనివారం 68వ ఎస్బిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ దేశ స్థాయిలోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజల యొక్క మన్నల ను పొందడంతో పాటు అన్ని బ్యాంకుల కన్నా ఎస్బిఐ విశేషమైన సేవలను అందిస్తుందని తెలిపారు. లాకర్లు, బంగారు నగలపై రుణాలు, రైతులకు, చిన్న, పెద్ద వ్యాపారస్తులకు వారి స్థాయిని బట్టి అతి తక్కువ సమయంలోనే రుణాలను ఇచ్చి వారి అభివృద్ధికి పాటుపడడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఖాతాదారుల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ టెక్నాలజీ ప్రకారం ప్రతి ఒక్కటి ఆన్లైన్ ద్వారా క్షణాల్లో సేవలను అందించడం జరుగుతోందని అన్నారు. బ్యాంకు వద్ద, ఏటీఎంల వద్ద డబ్బు డ్రా చేసేటప్పుడు తగిన జాగ్రత్తలను తప్పనిసరిగా తీసుకోవాలని వారు సూచించారు. ఖాతాదారుల యొక్క వివరాలను ఫోన్ ద్వారా బ్యాంకు ఎప్పుడు కూడా సమాచారాన్ని అడగదని, నేరుగా ఖాతాదారులతో మాత్రమే మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని జీవితాన్ని సుఖవంతం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రాఘవేంద్ర, నరసింహ రెడ్డి, యూనియన్ లీడర్ పుష్పలత, గోపాల్, నాలుగు బ్రాంచుల బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

- అధికారులు అలసత్వం వహిస్తే సహించం
- హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే వార్నింగ్

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు : ఇల్లు లేని నిరుపేదలకు,అర్హులైన వారందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుగుంట శ్రీధర్ రెడ్డి హామీ ఇచ్చారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం హౌసింగ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పర్వీన్ భాను అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రెడ్డి, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు,టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి హౌసింగ్ డిఇ షామీర్ భాష,ప్రత్యేక అధికారి రమేష్,హౌసింగ్ ఏఈ హరి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ రెడ్డి, తుమ్మల షామీర్ భాష,మలక అశ్వర్థ రెడ్డి, జవులి బాబా, భారతి సిమెంట్ రఫీ, ఆనంద రెడ్డి, రామసుబ్బారెడ్డి, జగన్మోహన్ చౌదరి లతోపాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పాల్గొన్నారు.

జగనన్న సురక్ష' ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం మునిమడుగు సచివాలయం దగ్గర జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రధాన ధృవీకరణ పత్రాలను లబ్ది దారులకు పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల వినతులను సంతృప్తి స్థాయిలో పరిష్కరించడం, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వార లబ్ది చేకూర్చే లక్ష్యంతో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన కార్యక్రమమే "జగనన్న సురక్ష" కార్యక్రమం అని, ఈ కార్యక్రమం ద్వారా నేటి నుంచి నాలుగు వారాల పాటు సచివాలయాలవారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించడమైనది అని అన్నారు. పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, ఎంపీపీ, గీతా రామ్మోహన్ రెడ్డి జెడ్పీటీసీలు, శ్రీరాములు సర్పంచులు, అశ్వత్థప శ్రీనివాసులు, వెంకట్ రాముడు ఎంపీడీవో శివ శంకరప్ప ఎమ్మార్వో స్వర్ణలత, సచివాలయం సిబ్బంది,కన్వీనర్లు, కార్యకర్తలు, సారథులు, తదితరులు పాల్గొన్నారు.

సేవలను అందిస్తే గుర్తింపు లభిస్తుంది

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రతి వైద్యులు నిస్వార్థ నాణ్యమైన సేవలను అందించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని డిసిహెచ్ఎస్. తిపేంద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల దినోత్సవానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వైద్య దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. అనంతరం తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలు ప్రజలు అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోగిని బట్టి వైద్యం కూడా అందించినప్పుడే రోగులు డాక్టర్లను దైవంగా భావిస్తారని తెలిపారు. రోగుల వద్ద కోపతాపాలు మానుకొని, సహృదయంతో గౌరవ, ప్రేమలతో పలకరించినప్పుడే సగం అనారోగ్యం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నజీర్, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పద్మలత, డాక్టర్లు వెంకటేశ్వర్లు, బాలాజీ, కిరణ్, నాగేంద్ర ప్రసాద్, నివేదిత, వివేక్, సురేఖ వైష్ణవి,ఆసుపత్రి వైద్యులు, ఏఎన్ఎంలు, నర్సులు, వైద్య విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు మరుపురానివి

విశాలాంధ్ర-ధర్మవరం: వైద్యుల సేవలు మరుపురానివని, రోగులకు సేవ చేయుటలో వారికి వారే సాటి అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రోటరీ క్లబ్ హాలులో వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ప్రజలకు విశేష సేవలు అందించిన రిటైర్డ్ కంటి వైద్యులు డాక్టర్ నరసింహులు, వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి డాక్టర్ దామోదర్ డాక్టర్ రాజేష్వరి ప్రభుత్వ సూపర్డెంట్ వైద్యులు డాక్టర్ నజీర్, డాక్టర్ కుల్లాయప్ప, లను ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ నేడు రోటరీ క్లబ్ దేశవ్యాప్తంగా వివిధ సేవలను అందిస్తూ, అధికారికంగా, అనధికారికంగా, ప్రజలు, ప్రభుత్వం వద్ద మంచి గుర్తింపును పొందడం, మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, శ్రీనివాసుల రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, రామకృష్ణ, పెరుమాలదాస్, జయ చంద్ర, పెద్దారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పర్యవేక్షణ

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని 11వ వార్డు మోడల్ కాలనీ నందు వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి చొరవతో మోడల్ కాలనీలో రోడ్డు మరమ్మత్తు పనులు ప్యాచ్ వర్క్ కార్యక్రమాన్ని శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

విశాలాంధ్ర-రొళ్ల : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నామని కలెక్టర్ అరుణ్ బాబు, సబ్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆవరణంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారం భించారు.ప్రభుత్వ సర్టిఫికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మురలీకృష్ణ, ఎంపీడీవో ఆజాద్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఈఓఆర్డి కృష్ణప్ప, హౌసింగ్ ఏ.ఈ మాసప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,వీఆర్వోవైకుంతప్ప, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.